# పత్రికా ప్రకటన

## ఫిబ్రవరి నెలకల్లా ఎన్.ఏ.డి అప్పర్ రోటరీ సిద్ధం

వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు

వీఎంఆర్డీఏ, డిసెంబర్ 30: ఫిబ్రవరి నెలకల్లా ఎన్.ఏ.డి అప్పర్ రోటరీ సిద్ధం చేయాలని వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు అధికారులకు, గుత్తేదార్లకు ఆదేశించారు. సోమవారం కమిషనర్ ఎన్.ఏ.డి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల ప్రగతి పై గుత్తేదారుని ఆరా తీశారు. ఎన్.ఎస్.టి.ఎల్ , ఎయిర్పోర్టు వైపు మిగిలి ఉన్న 4 ప్రత్యేక నిర్మాణాలు (పీర్ కాప్స్) జనవరి 10 నాటికి పూర్తి అవుతాయని గుత్తేదారు వివరించారు. గెడ్డర్లు, శ్లాబ్ తదితర పనులు, జనవరి 24 కి పూర్తి చేస్తామని న్నారు. పనుల ఆలస్యా నికి కారణాలను అడుగగా తాటిపూడి రిజర్వాయర్ మైన్ పైప్ లైన్ ఫౌండేషన్ కు అడ్డంకిగా ఉందని, దానిని ప్రస్తుతం దారి మళ్ళించడం జరిగిందని ఇక పై పనులు వేగవంతం అవుతాయని వివరించారు. గెడ్డర్లకు హై టెన్షన్ వైర్లు అడ్డంకిగా ఉన్నాయని, , గెడ్డర్ల ఏర్పాటు సమయం లో విద్యుత్ నిలిపివేయాలని కోరామని దానివలన గెడ్డెర్ల పనులు వేగవంతం అవుతాయని అన్నారు. ఈ.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి నాగలక్ష్మి తో కమిషనర్ కోటేశ్వర రావు విద్యుత్ నిలుపుదల పై మాట్లాడగ, రెండు రోజులు నిలిపడానికి ఆమె అంగీకరించారు. ఎక్కువ మంది కార్మికులను, యంత్రాలను వినియోగించి పనులు వేగంగాన్ జరిగేలా చూడాలని ఫిబ్రవరి రెండవ వారం లో వాహనాలను అనుమతించేలా పనులు జరగాలని కమిషనర్ సూచించారు. కమిషనర్ వెంట ఎస్.ఈ. రామ్మోహన్ రావు, ఈ ఈ, డి.ఈ., లు హాజరైనారు.

జారీ: పి ఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ